# గానుగెద్దు

కవికొండల వేంకటరావు

నువుగింజ చూడ్డానికి చాలా చిన్నదిగా అగుపించినా అది పోసి, ఆడి, నూనితీసే గానుగ మిక్కిలి గొప్పదిగాను, పెద్దదిగాను, పేరుకీర్తులు కలదిగాను కనబడుతుంది. సున్నపు గానుగ అంటారుగాని దానికి మొత్తసున్న. చెఱుగ్గానుగంటారు గాని దానికి మెత్తన హుళక్కి. కాని తెలుకుల గానుగ అనగా నువు పప్పు ఆడి నూనితీసే గానుగయొక్క పోంకం, బింకం, చాయ, వాయ, చెప్పదగ్గ విషయాలోనివి ఆ గానుగునంటి వ్యాసంగా తిరిగే బల్లకూడా తదనుగుణ్యంగా పెద్దదే. ఆ బల్లను లాగుతూవుండే గానుగెద్దుకూడా బలమైందీ, ఒక రకమైన అలవాటు చూపు గలదీ, ఒక విధమైన నడకగలదీ అయియుండాలి. అన్నిటికంటె అనుకో దగ్గది ఆగానుగ కిర్రు, ఆగానుగ దగ్గర కూర్చుంటేవేసే కమ్మని దిగుదాయి నూనె ఘుమాయింపు.

ఇక నువ్వులు పప్పగాజేసే తెలుకుల సత్తెయ్య అంటూ వుంటాడు! అతణ్ణెప్పుడన్నా చూచేరో లేదో పేద్ద జంగిడిబుట్టతో పప్పు కడిగి చెఱువుగట్టుమీద గోచిపాతతో అంత ఆజానుబాహువు మనిషీ నిటారుగ్గా నిలబడి పప్పారబోస్తూంటే నల్లని శరీరం అతనూ కొరుకొండకొండమీది రెడ్డి విగ్రహంలా అగపడిస్తాడు!

"ఇతడేనా ప్రతివాది?" అన్నాడు అమీనా వెంకన్న ఊళ్లోకి ప్రవేశిస్తూతనతో వున్న వాదిగారితో. అమీనాతో వున్న వాదిగారిదీ ఆ గ్రామమే! వాదిగారి పేరు వేదాల పనసయ్యగారు. ఆయన బ్రాహ్మణులు, బ్రాహ్మణుల్లో లౌక్యులు, లౌక్యుల్లో మంచి వడ్డీవ్యాపారం గలవారు. పనసయ్యగారికి వయస్సు ఏభైయేళ్లు రమారమిగా వుంటాయి.

పనసయ్యగారు వేలెట్టిచూపకుండానే కనుసైగమాత్రం చేతనే అవునన్నట్టుగా కనబడి అమీనాను మఱోత్రోవకు తీసికొని వెళ్లినారు.

తెలుకుల సత్తెయ్య అదేం గమనించనే లేదు. ఆరబోసిన పప్పకాళ్లతో రాస్తూ మండుటెండలో ఆలోచిస్తూవున్నాడు, ఆ పప్పు సాయంత్రానికింటికి జేరబోసికొని రాత్రి నాలుగాటలమీద నూనిగావిద్దామని.

పనసయ్యగారు అమీనాను మఱోవీధి మార్గంగా దీనికొనివెళ్లడం తీసుకొనివెళ్లడం తిన్నగా సత్తెయ్య గానుగదగ్గఱకు తీసుకు వెళ్లినారు. "చెయ్యివోయి! అమీనా! జప్తు చెయ్యివోయ్! ఆయెద్దును" అని గాను గులాగుతూవున్న యెద్దును చూపించినారు.

గానుగాట అప్పు జెప్తూతున్నారు?
గానుగెద్దు నప్పడెవరు తోలుతున్నారు?



సత్తెయ్య పెళ్లాం......పప్పునుగానుగులోకి తోస్తూవుంది......పనెసయ్యగారికొడుకు......గానుగ
బల్లమీద కూర్చుని ఎద్దును తోల్తూవున్నాడు.

సత్తెయ్య పెళ్లాం ఆడుతూవుంది. ఒయ్యారంగా చిన్న తవుకోల్లాంటి సాధన మెఱిసిపోతో వోచేతిలోవుంది. రెండో చేత్తో ఊరికే పప్పును గానుగులోకి తోస్తూవుంది. గానుగు కిర్రుకిర్రు తిరుగుతూవుంది. పనసయ్యగారి కొడుకు ఏడెనిమిదేండ్ల గుంటడు హుఁహే అని గానుగు బల్లమీద కూర్చుని ఎద్దును తోల్తూవున్నాడు.

ఎప్పుడైతే పనసయ్యగారి గొంతుకు వినబడిందో అప్పుడు పనసయ్యగారి కొడుక్కి లోపలప్రాణాలు లోపలే ఎగిరిపోయినాయి. "వెధవా! ఇక్కడ తెలుకలాళ్లగానుగదగ్గఱ తెలికపిండి రుచిమఱిగి వాళ్లెద్దుని తోల్తున్నావట్రా అని చితకామతకా కొట్టేస్తాడేమో తనతండ్రి తనను అన్నభీతే ఆ కుఱ్ఱాడికి.

కసిపెట్టింది సత్తెయ్యపెళ్లాం పనసయ్యగారు వచ్చినరాకడ, అమీనా చేయబోతూవున్న జప్తు అన్నిటికంటే పనసయ్యగారి కొడుక్కి పుట్టుకొచ్చిన గుండె దడానున్నూ, తక్కినవాటి మాటటుంచి వెంటనే ఏం చేసిందీ ఆ అమ్మి? పనసయ్యకొడుకుని చంక నెట్టుకుంది. "అబ్బాయిగారూ! మనెద్దునెవరు తీసుపోరులేండి" అంది.

ఈ సత్తెయ్యపెళ్లాం ఎప్పుడైతే ఎత్తుకుని ఆ ముక్కందో అదివఱకు తండ్రి కొడతాడేమో ననేభయం పోయి మఱోరకం మానసిక ప్రవృత్తి పిల్లవానిలో కలిగింది. "గానుగెద్దు నెక్కడికో ఎవరో తీసుకుపోతారు." అనేదుఃఖం ఉద్భవిల్లి కళ్లమ్మట నీళ్లూరికే కారాయి; ఆ కుఱ్ఱాడు తనమొగం సత్తెయ్యపెళ్లాంయొక్క బుజమ్మీద పెట్టి ఒకటే యేడుపు ఒకటే యేడుపు! ఆమెపయటంతా తడిసిపోయింది.

పనసయ్యగారూ అమీనాకూడా ఓనిమిషం ఆదృశ్యం చూచారు. ఏమైనా బాకీ వసూలు అయిపోవడం తప్పనిసరి కాబట్టిన్నీ, అది సత్తెయ్యవల్ల గానుగెద్దురూపేణా తప్ప మఱోవిధంగా వసూలుకాదు కాబట్టిన్నీ "ఆ వెధవను నీవు ముందు కిందకుదింపి, మీ యెద్దును గానుగునుంచి విప్పేసెయ్యి. అమీనాగారు దాన్ని జప్తు చేయడానికి వచ్చారు." అన్నారు పనసయ్యగారు సత్తెయ్యపెళ్లాంతో.

సత్తెయ్య పెళ్లానికదే మొదటితూరి పనసయ్యగార్ని చూడ్డం. పనసయ్యగారి గొంతుక రెండు మూడు పర్యాయములు వీధంట వినబడితే వినబడి వుండొచ్చుగాని ఆయన ముఖం ఆమెకు కనబడ్డ దావేళే.

సత్తెయ్య పెళ్లాం అంటే అందఱి పెళ్లాల్లాంటి పెళ్లాం కాదు. అసలైన పెళ్లాం. కోక కట్టిందన్నా రైక తొడిగిందన్నా ఆ తుంటి నా కోకే కట్టాలి అనుకొనేవారు చుట్టుపక్కలవాళ్లు, ఆచంటి నారైకే తొడగాలి అనుకొనేవారు ఇరుగుపొరుగువాళ్లు. సత్తెయ్య కూడా తన పెళ్లాంపూసు వచ్చినప్పుడు అతి పువురుసంగా అతిసరసంగా "నా పెళ్లాం!

నా పెళ్లాం!” అని చెప్పొచ్చేవాడు. అందం అనేది అన్ని కులాల్లోను అన్నివృత్తుల్లోనూ వుంటుందని చెప్పక తప్పదనుకోండి ఆమెను చూచిన తరువాత!

ఆమె ఆ కుఱ్ఱవాణ్ణి కిందకు దింపి కొం చెం ఎడంగా నిలబడి సన్న గొంతుకతో “అమీనాగార్నె విప్పు కెళ్లమనండి” అంది.

సత్తెయ్య వచ్చేదాకా ఆగండి అని అన లేదు. సత్తెయ్య లేకుండా చూచి దొంగల్లాగ తోలుకెళ్లడానికి మీకేం హక్కు అని ముద లకించలేదు. సత్తెయ్యవుంటే మీ పని పట్టి వుండును. ఇలా గుమ్మంమెట్టు ఎక్కియుం దురా? అని స్వగతంగా నైనా బొమముడి వేసియుండలేదు, ఆ యిల్లాలు.

అంత నిర్లిప్తగా ఆమె చెప్పడానికి కార ణమేదో వింతైంది వుంది అని చదువరులు అనుకొనేరు గనుక, ఏమీలేదు.

సత్తెయ్యకు అతనిమీద పనసయ్యగారు తెచ్చినదావా అతనికి వ్యతిరేకమై ఏడెనిమిది నెల్లైంది. సత్తెయ్య పనసయ్యగారికి నూట ఇరవై రూపాయిలు ఇవ్వ తేలినాడు. అవి ఎక్కణుంచి తీసుకురావడానికి వేఱే అవకా శంలేదు అతనికి. తానై ఎద్దుని అమ్మలేక పోయినాడు. అమ్మితే మఱో ఎద్దును కొను క్కునే సామర్థ్యంలేదు. అంచేత పనసయ్య గారినే బతిమాలుకుంటువచ్చాడు. బాకీ అడగొద్దని, ఆబాకీ మఱోఅందుకు మఱో అందుకు తాను చేసిందికాదనీ, ఓముండకూ ముట్టకూపెట్టింది లేదనీ, గానుగు పాతుకైం దని, తెలుకులుగానుగంటే సామాన్యపు గానుగ కాదనీ, దానికీ మఱోదానికీ పోలికే లేదనీ, మఱేన్నీ మఱేన్నీ ఎన్నెన్నో ఏకరువు పెట్టేవాడు. ఏకరువుపెట్టి ఎంతకాళ్లా వేళ్లా బడ్డా పనసయ్యగా రంగీకరించలేదు. అంచేత పెళ్లాంతో అదివఱకే చెప్పేశాశాడు సత్తెయ్య “ఉన్నన్నాళ్లుంటుంది ఎద్దు. లేనప్పుడు మాట గదా ఆలోచించుకోవడం మనపని ఎల్లాగునా అని” ఆ కారణంచేత, పనసయ్యగారు అమీ నాతో కూడావచ్చి ఎద్దును జప్తుచెయ్యడం సత్తెయ్యపెళ్లానికి ఏమిన్నీ కొత్త అనిపించ లేదు.

పనసయ్యగారు ఎద్దును అమీనాచేత జప్తుచేయించి అమీనాకు తా మొక పూచీ కత్తు వ్రాసియిచ్చి తమ సొంతజబాబుదారీ మీద ఎద్దును తమదొడ్లోనే కట్టించివేసి కొన్నారు.

పనసయ్యగారి కొడుకు ఆకాడేవుండి ఆ జప్తూగిప్తూ అంతా చూచి తమ యింటికే ఆ యెద్దును తోలుకెడుతూ వున్నారని తెలిసి కోవడంతోనే ఎద్దుకంటె ముందుగానే తమ యింటికి వెళ్లి తల్లితో అన్నాడు. “అమ్మోయి! గానుగెద్దుని మన దొడ్లో కట్టివేస్తున్నారేవ్! గానుగెద్దేవ్! గుండ్రంగా ఎంచక్కా తిరుగు తుందేవ్!” అన్నాడు.

తల్లి “వెధవా! గానుగూలేదు! గాను గెద్దూ లేదు. నోరు మూసుకో” అంది.

ఆమెలో ఆ జప్తూ గిప్తూ వ్యవహారం ఏమాత్రం సంబరం గొలుపలేదు.

పనసయ్యగారు తన యింటికొచ్చి ఆ యెద్దును తమ దొడ్లో కట్టించి అమీనాను పంపించి ఎప్పట్లాగే నిత్యకృత్యాల్లో పడ్డారు.

సాయంత్రం పడేసరికి సత్తెయ్య తాజేసిన పప్పుతో యింటికి వచ్చాడు. ఇంటి కతగా డొచ్చేసరికి సత్తెయ్య పెళ్లాం కొంగు నట్టింట పఱుచుకొని పడుక్కుని వుంది. సత్తెయ్య "ఏమే ఆలా పడుకున్నావు!" అన్నాడు. "మన యెద్దును జప్తుచేసి పనసయ్యగారు తోలించుకు వెళ్లిపోయినారు. అనుకున్నంతా జరిగింది. ఇక మన బ్రతుకెలాగ?" అంది. సత్తెయ్యకు ధైర్యం చావలేదు. "ఓసి పిచ్చి దానా! ఆలా తొంగుంటే గానుగు తిరుగుతుందే? నేను తిప్పుతాగా! ఎద్దుకు మాఱుగా నేను తిప్పుతానే గానుగ! ఇంతేనా నీ విచారం" అన్నాడు సత్తెయ్య. "ఏమంటుంది" ఆ పడుచు. లోలోవున్న కుములులోలోపలే దిగమింగుకుని ఒంటిచేతి మీద లేచి జుత్తు రెండుచేతులా ముడేసుకుని "అంత పప్పా మనకీరాత్రివల్ల పడుతుందంట్రా?" అంది. "పణ్ణంతే ఆయిరి" అన్నాడు సత్తెయ్య.

సత్తెయ్యా సత్తెయ్యపెళ్లాం ఇద్దఱూకూడా గానుగసాల్లోకి వెళ్లినారు. సత్తెయ్య అడిగాడు "ఎద్దుగంతలుకూడా జప్తుచేసుకుపోయారుటే?" అని. "ఎద్దు మువ్వలుకూడా పట్టుకుపోయినారుటే?" అని. "ఎద్దుకు సంబంధించినవన్నీ పట్టుకుపోయినారు." అంది సత్తెయ్యపెళ్ళాం, గానుగెక్కుతూ. సత్తెయ్య గానుగు తిప్పుతూన్నాడు.

రాత్రి రెండోజాము గానుగెద్దు, జప్తు అయిన ఎద్దు, పనసయ్యగారిదొడ్లో కట్టివేయబడ్డ యెద్దు తాడు తెంచుకుని మువ్వలతోటి గంతలతోటి ఎక్కడికో పాఱిపోయింది అని ఊరంతాపుకారు. ఊరంతా బయలుదేరారు. పనసయ్యగారు మునసబుగారు కరణంగారు అందఱూకూడా సత్తెయ్య ఏదో మాయోపాయం పన్ని తిరిగి తనయెద్దును తన గానుక్కు కట్టుకుని గానుగ తిప్పుకుంటూ వున్నాడని ఊహించేరు, అంతదూరాన్నుంచి గానుగసాలలో కిర్రు కిర్రుగానుగు తిరుగుతూవున్న చప్పుడవుతూవుంటే—.

కాని సాలలోకి వెళ్లకముందే సాల ముందు పనసయ్యగారి కొడుకు "నడువు! గానుగుకాడకు నడువు!" అంటూ గానుగెద్దును సాలలోకి గెంటుతూ వున్నాడు.

ఊరంతా ఆ కుఱ్ఱవాని చేష్టచూచి "పనసయ్యగారూ! మీరు జప్తుచేయిస్తే మీ అబ్బాయిగారు జప్తు విడుదల చేయించేరండో!" అని కేకేశారు.

"మఱిసాల్లో గానుగెవరు తిప్పుతున్నారు?" అని అడిగేరు పనసయ్యగారు.

"వాళ్లే కాబోలు మగడు పెళ్లాలిద్దరూ కామోసు" అన్నారు అంతా.




"నడువు, నడువు, గానుగకాడికి నడువు."

పనసయ్యగారి కొడుకు మాత్రం కొం లాగుతున్నాడు!" అన్నాడు. ఆ మాటతో చెం తొంగిచూచి "లేదు! సత్తెయ్యవొక్కడే లోకానికి కాయకష్టదేవత ప్రత్యక్షమైంది. గానుగులాడుతున్నాడు! పాపం! గానుగు

---